# సరైన లక్ష్యం కలిగివుండటం

ఒక దైవసేవకుడు దేవుని దృష్టిలో విజయం పొందిన వ్యక్తిగా కనబడవలెనంటే, దేవుడతని ముందు వుంచిన లక్ష్యాన్ని అతడు తెలుసుకోవటం ఎంతైన అవసరం. అతడు గనుక ఆ లక్ష్యాన్ని గ్రహించక పోయినట్లయితే దానిని చేరుకోవటంలో తాను విజయం సాధించానా లేక వైఫల్యం చెందానా? అన్నది అంచనావేసుకోలేడు.[1] అతడు వాస్తవంగా వైఫల్యం చెందినప్పటికీ తాను సాఫల్యం చెందాననే భావిస్తువుండవచ్చు. ఇది చాలా విచారకరం. ఈ దైవసేవకున్ని ఒక పరుగుల అటగాడిలాగా పోల్చవచ్చు. అనగా ఆ ఆటగాడు తాను వాస్తవంగా 1600 మీటర్ల పరుగుపందెంలో పాల్గొన్నాననేది గ్రహించక, 200 మీటర్ల పరుగు పందెంలో పరుగెడుతూ అంతిమ రేఖను దాటి ఎంతో సంతోషంతో అశేష జనం ముందు చేతులు పైకెత్తి ప్రథమ స్థానంలో నిల్చున్న ఆటగాడివలె కనబడుతున్నాడు. తన లక్ష్యాన్ని గ్రహించలేని అతను తప్పక వైఫల్యం చెందుతాడు. తాను గెలిచాననే భావిస్తున్నాడు కాని అది అతనికి ఓటమిని కలగజేసింది. అతని విషయంలో ఈ లోకోక్తి అక్షరాల వాస్తవం. "మొదటివాడు కడపటివాడు అవుతాడు."

సేవకులు చాలామంది ఒక నిర్ధిష్టమైన లక్ష్యాన్ని కలిగివుంటారు. -దాన్ని వారు తరచుగా "దర్శనం" గా చెబుతుంటారు. వారికి ఇవ్వబడిన ప్రత్యేకమైన పిలుపు మరియు తలాంతులను ఆధారం చేసుకొని తమకు వచ్చిన దర్శన నెరవేర్పునకు తమ శాయశక్తులా ప్రయత్నిస్తుంటారు. ప్రతి ఒక్కరికి వారివారికివ్వబడిన తలాంతు మరియు పిలుపునకు ఒక ప్రత్యేకత ఉంటుంది, అనగా అది ఒక చర్చికి పాస్టరుగా చేయుటకై ఉండవచ్చు లేదా ఒక ప్రాంతానికి సువార్త పరిచర్య చేయుటకై ఉండవచ్చు లేదా కొన్ని సత్యాలను బోధించుటకై ఉండవచ్చు. కాని నేను పేర్కొంటునట్లుగా దేవుడిచే అనుగ్రహించబడిన లక్ష్యం అనేది *అందరికీ సంబంధించినది.* అది ***ప్రతి దైవసేవకుడికి*** అన్వయిస్తుంది ఇది **పెద్ద** దర్శనం. ప్రతి ఒక్కరికి ఒక ప్రత్యేకమైన లక్ష్యం వుంటుంది, కాని దాని వెనుక ఈ సాధారణమైన లక్ష్యం కూడ ఉండాలి. అయితే తరచుగా అలా జరగదు. చాలా మంది దైవసేవకులకున్న నిర్ధిష్టమైన దర్శనాలు దేవుని యొక్క దర్శనంతో కలవకపోవటమే కాదు, వారిలో కొందరివి వాస్తవంగా దేవుని దర్శనమునకు ***వ్యతిరేకంగా*** కూడా పనిచేస్తుంటాయి. నేను అభివృద్ధిచెందుతున్న సంఘ కాపరిగా పనిచేస్తూ ఉండినప్పటకీ ఒకానొక సమయంలో ఈ

[1] ఈ పుస్తకం అంతటిలో సేవకులను పురుషలింగంతో అతను అని వాడాను. ఎందుకంటే అంతా ఒకేవిధంగా ఉండటానికి మరియు అధికభాగం సేవకులు, ఉదాహరణకు పాస్టరులు పురుషులైవున్నారు. లేఖనముల ప్రకారంగా దేవుడు స్త్రీలని సేవకు పిలుస్తారని నేను ఒప్పింపబడ్డాను మరియు చాలామంది స్త్రీలు ఫలకరమైన సేవలు చేస్తున్నారని నాకు తెలుసు. ఈ అంశం సేవలో వున్న స్త్రీలు అనే అధ్యాయములో వ్రాసివున్నది.

విధముగానే చేశాను.

దేవుడు **ప్రతి** సేవకుడికీ ఇచ్చే సాధారణ లక్ష్యం లేదా దర్శనం అనగానేమిటి? మత్తయి 28:18-20లో ఉన్న లేఖన భాగంలో ఈ ప్రశ్నకు జవాబు కనుగొంటాము. ఇది మనకు సుపరిచితమే. ఇది మనకు ఏమి బోధిస్తుందో దానిని మనం తరచూ విస్మరిస్తుంటాము. ఇందులోని ప్రతివచనం పరిశీలిద్దాం.

> యేసు వారియొద్దకు వచ్చి "పరలోకమందును భూమిమీదను నాకు
> సర్వాధికారము ఇయ్యబడియున్నది" (మత్తయి 28:18).

యేసువారియెద్దకు వచ్చి - పరలోకమందును భూమిమీదను నాకు ***సర్వాధికారము*** ఇయ్యబడియున్నది. తన తండ్రి తనకు ఉన్నతమైన అధికారం అనుగ్రహించాడన్న విషయాన్ని తన శిష్యులు గ్రహించాలని యేసు తలంచాడు. తన తండ్రి ఒకనికి అధికారం ఇచ్చినప్పుడు ఆయనకు ఏవిధంగా విధేయత చూపిస్తాడో అలాగే యేసుకు కూడ ***విధేయత*** చూపాలన్నది తండ్రి ఉద్దేశ్యం. యేసు ఎంతో ప్రత్యేకమైనవాడు కనుకనే కొన్ని సంధర్భాల్లో తండ్రి ఇతరులకు ఇస్తున్నట్లుగా పరిమితమైన అధికారంకాక, ఆయనకు భూమి మీద మరియు పరలోకం మీద *సర్వాధికారం* ఇచ్చాడు. ***యేసుప్రభువై యున్నాడు.***

కనుక ఎవరైతే యేసును తమ ప్రభువుగా ఒప్పుకోరో వారు ఆయన సంబంధులు కారు, అన్నిటికి పైగా యేసు ప్రభువైయున్నాడు. కాబట్టే క్రొత్తనిబంధనలో ఆయన "ప్రభువని" 600 సార్లు పేర్కొనబడినది. ఆయన రక్షకుడన్న విషయం కేవలం 15 సార్లు మాత్రమే ప్రస్తావించబడింది. కనుకనే పౌలు ఈవిధంగా వ్రాశాడు. తాను మృతులకును సజీవులకును ***ప్రభువై*** యుండుటకు ఇందునిమిత్తమే గదా క్రీస్తు చనిపోయి మరల బ్రదికెను" (రోమా 14:9). తన ప్రజలందరినీ ఒక ప్రభువుగా పరిపాలించే ఉద్దేశ్యంతో యేసు మృతిచెంది తిరిగి లేచాడు.

## రక్షణనిచ్చే నిజమైన విశ్వాసం

నేటి ఈతరపు పాస్టరులు మరియు సువార్తికులు రక్షణపొందు వారిని ఆహ్వానిస్తూ ఈ విధంగా చెబుతుంటారు "యేసును నీ రక్షకుడిగా అంగీకరించు", (ఈ మాటలు లేఖనములలో ఎక్కడా కనిపించవు), సాధారణంగా ఇది సువార్తను గూర్చిన వారి అవగాహనలో ని ప్రాథమిక లోపాన్ని వెల్లడిచేస్తోంది. ఉదాహరణకు ఆ ఫిలిప్పుడైన చెరసాల అధికారి రక్షింపబడవలనంటే తాను ఏమిచేయవలెనని పౌలును అడుగుతాడు. అందుకు పౌలు యేసును "నీ రక్షకుడిగా అంగీకరించు", అని ప్రత్యుత్తరమియ్యక దానిబదులుగా "***ప్రభువైన*** యేసునందు విశ్వాసముంచుము అప్పుడు నీవును నీ యింటివారును రక్షణ పొందుదురని చెప్పెను" (అపొ 16:31). ప్రభువైన యేసుక్రీస్తు***నందు*** విశ్వాసముంచిన వారందరూ రక్షింపబడ్డారు. జాగ్రత్తగా గమనించు వారు యేసును గూర్చిన లేక రక్షణసువార్తను ***గూర్చిన*** బోధను విశ్వసించిన కారణంచేత రక్షింపబడలేదు, కానివారు ***ప్రభువైన*** యేసు క్రీస్తును ఒక ***వ్యక్తిగా*** ఆయన యందు విశ్వాసముంచటం ద్వార రక్షింపబడ్డారు. ఇదియే రక్షణనిచ్చే విశ్వాసం. చాలా మంది యేసు

తమ పాపములనిమిత్తం ఒక బలియాగముగ మరణించాడని తామువిశ్వసించటంచేత లేదా విశ్వాసం ద్వారే రక్షింపబడతామన్న సత్యాన్ని నమ్మటంచేత లేదా యేసు లేక రక్షణ సువార్తను గూర్చిన సందేశాలను విశ్వసించటంచేత తాము రక్షణలేని విశ్వాసం కలిగి యున్నామని తలస్తుంటారు. కాని వారు వాస్తవముగా అది కలిగి ఉండరు. సాతానుడు యేసును గురించిన అన్ని విషయాలను విశ్వసిస్తాడు. రక్షణనిచ్చే విశ్వాసం అనునది యేసునందు విశ్వాసాన్ని కలిగి ఉంటుంది. ఆయన ఎవరు? ఆయన ***ప్రభువు.***

వాస్తవంగా నేను యేసును ప్రభువుగా విశ్వసించుచున్నచో, ఆయనను నా ప్రభువులాగే అనుకొని నా హృదయపూర్వకంగా నన్ను నేను సమర్పించుకుంటాను. ఆయనకు నన్ను నేను సమర్పించుకోలేదంటే ఆయన యందు నాకు విశ్వాసం లేదని అర్థం. ఒకరు ఇలా చెబుతూ తన కాలి జొళ్ళలో భయంకరమైన విషనాగు ఉందని అనుకుంటున్నాను", అని ఓవైపు చెబుతూ ఎంతో ప్రశాంతంగా తన కాలి జోళ్ళను వేసుకుంటూవుండినట్లయితే తాను దేనినైతే ఉందని విశ్వసిస్తున్నాడో, దానిని అతడు వాస్తవంగా విశ్వసించటంలేదని తెలుస్తోంది. ప్రజలు తాము యేసును విశ్వసిస్తున్నామని చెబుతూంటారు, కాని తమ పాపములపట్ల ఏమాత్రం పశ్చాత్తాపం చెందరు మరియు తమ హృదయాలను ఆయనకు సమర్పించుకోరు. వాస్తవంగా వారు ఆయనను విశ్వసిస్తున్నవారుకారు. వారు తాము ఊహించుకుంటున్న యేసును విశ్వసిస్తుండవచ్చేమో కాని పరలోకంలోను మరియు భూమి మీద సర్వాధికారం కలిగి ఉన్న ప్రభువైన యేసును మాత్రం కాదు.

ఒక సేవకుడు క్రైస్తవ్యానికి చెందిన అతి ముఖ్యమైన ప్రాథమిక సందేశమును అవగాహన చేసుకోవటంలో లోపం కలిగి ఉండినట్లయితే అతడు ఇక ప్రారంభం నుండి కష్టాల్లో పడినట్లని చెప్పటానికే ఇదంతా చెప్పవలసి వచ్చింది. ఎట్టిపరిస్థితిలో అతడు దేవుని తీర్పులో విజయం పొందలేడు. ఎందుకంటే దేవుడు ఈ లోకానికి తెలియజేయాలనుకున్న దేవుని ముఖ్యమైన సందేశాన్ని అతడు తప్పుగా బోధిస్తున్నాడు గనుక.అతడు వృద్ధిచెందుతున్న ఓ సంఘానికి కాపరే అయివుండవచ్చు, కాని అతని పరిచర్య పట్ల దేవునికున్న దర్శనాన్ని అతడు నెరవేర్చటంలో చాలా ఘోరంగా విఫలం చెందుతున్నాడు

## పెద్ద దర్శనం

తిరిగి మత్తయి (28:19-20) లోనికి వెళదాం. యేసు తనకున్న సర్వాధికారాన్ని ప్రకటించుకున్న తర్వాత, ఒక ఆజ్ఞను జారీ చేసాడు:

> "కాబట్టి మీరువెళ్ళి సమస్త జనులను శిష్యులనుగా చేయుడి; తండ్రి యొక్కయు కుమారునియొక్కయు పరిశుద్ధాత్మ యొక్కయు నామము లోనికి వారికి బాప్తిస్మమిచ్చుచు నేను మీకు ఏ యే సంగతులను ఆజ్ఞాపించితినో వాటినన్నిటిని గైకొన వలెనని వారికి బోధించుడి" (మత్తయి 28:19-20).

యేసు “కాబట్టి” అన్న పదాన్ని ఉపయోగించటం గమనించండి. ఆయన అంటున్నాడు, “***కాబట్టి*** మీరువెళ్ళి, సమస్త జనులను శిష్యులనుగా  చేయుడి...” దానిని ఇలా చెప్పాలంటే “నేను ఇప్పుడు చెప్పినాను ***గనుక***.... నేను సర్వాధికారమును కలిగి ఉండినాను ***గనుక***...నేను ప్రభువును ***గనుక*** ప్రజలు నాకు ***తప్పనిసరిగా*** విధేయత చూపవలెను, కాబట్ట వెళ్ళి జనులకు నా ఆజ్ఞలను పాటించమని బోధిస్తూ వారిని నా శిష్యులనుగా చేయుమని **నిన్ను** ఆజ్ఞాపిస్తున్నాను (నీవు తప్పక నాకు విధేయత చూపవలెను)”.

ఆవిధంగా, ఇది దేవుడు ఇచ్చిన సాధారణమైన లక్ష్యమైయున్నది,ఇది మనందరి పరిచర్యలపట్ల ఆయనకున్న గొప్ప దర్శనం: ***మన బాధ్యత ఏమనగా, క్రీస్తు ఆజ్ఞలను పాటిస్తున్న వారిని ఆయన శిష్యులుగా చేయటం.***

అందుకనే పౌలు “సమస్త అన్యులను ***విశ్వాసమునకు విధేయులగునట్లుగా*** తెచ్చుటకు” తనకు ఒక అపొస్తలుడిగా దేవుని కృప అనుగ్రహించబడినదని చెప్పాడు (రోమా 1:5). ఆ లక్ష్యమే విధేయత; విధేయత అనగా విశ్వాసం. యేసునందు నిజమైన విశ్వాసముంచినవారు ఆయన ఆజ్ఞలకు లోబడుతారు.

కనుక పేతురు పెంతుకోస్తు పండుగనాడు ఈవిధంగా ప్రసంగించాడు, “మీరు సిలువ వేసిన ఈ యేసునే దేవుడు ప్రభువుగాను క్రీస్తుగాను నియమించెను.  ఇది ఇశ్రాయేలు వంశమంతయు రూఢిగా తెలిసికొనవలెనని చెప్పెను” (అపొ2:36).  దేవుడు యేసును ***ప్రభువుగాను*** మరియు ***క్రీస్తుగాను*** చేసెనన్న విషయాన్ని క్రీస్తును సిలువేసిన వారు గ్రహించవలెనని పౌలు తలంచాడు. దేవుడు ఎవరిపట్లయైతే వారందరూ విధేయత చూపవలెనని తలంచాడో ఆయననే వారు సిలువ వేసి చంపారు. గొప్ప పశ్చాత్తాపం పొందిన తర్వాత వారు అడిగారు “తాము ఏమి చేయవలెను?” అని, అప్పుడు పేతురు ఇచ్చిన సమాధానం “మారు మనస్సుపొందుమని!” అనగా అవిధేయతనుండి విధేయతకు తిరగడం అన్నమాట. యేసును ప్రభువుగా చేసుకొనుము. ఆతర్వాత పేతురు వారితో క్రీస్తు ఆజ్ఞాపించిన రీతిగా బాప్తిస్మం పొందుమని చెప్పెను.పేతురు శిష్యులను చేస్తూ వచ్చాడు, అనగా క్రీస్తును విధేయతతో వెంబడించువారిగా అన్నమాట. ఆవిధంగా అతను సరైన సందేశమును కలిగి తగిన విధానముతో పరిచర్యను ప్రారంభించాడు.

ఆ విధంగా ఉన్నచో, ప్రతి సేవకుడు తన విజయాన్ని నిర్ణయించగలిగినవాడై ఉండాలి. మనకు మనం ఇలా ప్రశ్నించుకోవాలి, “నా పరిచర్య ప్రజలను క్రీస్తు ఆజ్ఞలన్నిటికీ లోబడుతున్నట్లుగా చేయుచున్నదా?” ఒకవేళ ఆవిధముగా జరుగుతున్నట్లయితే మనం విజయం సాధిస్తున్నామన్నమాట. అలాకానిచో, మనం వైఫల్యం చెందుతున్నామని గ్రహించాలి.

ఒక సువార్తికుడు ప్రజలను వారి పాపములను గూర్చి పశ్చాత్తాపపడుమని చెప్పకుండా, “క్రీస్తును అంగీకరించు” అని వారితో చెబుతున్నట్లయితే, అతడు విఫలంచెందుతున్నాడు. ఒక సంఘ కాపరి తన సంఘములోని ప్రతి ఒక్కరినీ సంతోషపెడుతూ, పెక్కు సాంఘీక కార్యకాలాపాలను నిర్వహిస్తూ తద్వారా తన సంఘాన్ని విస్తరించుకోవటానికి

ప్రయత్నిస్తున్నట్లయితే, అతడు వైఫల్యం చెందుతున్నాడని చెప్పవచ్చు

ఏ బోధకుడైతే ఈ మధ్యే బాగా ప్రచారంలోకి వస్తున్న "గాలిని గూర్చిన సందేశాన్ని" మాత్రమే బోధిస్తుంటాడో అతడు విఫలం చెందుతాడు. ఒక అపొస్తలుడు నాటిన సంఘములోని సభ్యులు, తాము యేసును విశ్వసిస్తున్నామని చెబుతూంటారు, కాని వారు యేసుకు లోబడరు. అటువంటి సంఘం వైఫల్యం చెందుతుంది. ఒక ప్రవక్త ప్రజలతో వారు ఎలాంటి ఆశీర్వాదాలు పొందబోతున్నారో వాటి గురించి మాత్రమే ప్రవచిస్తూవుండినట్లయితే, అతడును విఫలము చెందుతాడు.

## నా వైఫల్యం

కొన్ని సంవత్సరాల క్రితం నేను అభివృద్ధిచెందుతున్న ఒక సంఘానికి కాపరిగా పని చేస్తున్నప్పుడు, ఒక నాడు పరిశుద్ధాత్ముడు నాతో, దేవుని దర్శనమును నెరవేర్చటంలో నేను ఎంత అడుగున పడిపోయివున్నానో ఒక సారి కన్నులు తెరిచి చూడుమని చెప్పాడు. నేను మత్తయి 25:31-46లో: "***గొఱ్ఱెలు మరియు మేకల గురించిన అంతిమ తీర్పును గూర్చి చదువుతుండగా పరిశుద్ధాత్ముడు ఈ ప్రశ్నను వేసాడు: ఒకవేళ నీ సంఘములోని వారందరూ ఈదినం చనిపోయి, గొఱ్ఱెలు మరియు మేకల యొక్క అంతిమ తీర్పులో నిలబడివున్నచో వారిలో ఎంతమంది గొఱ్ఱెలు మరియు ఎంతమంది మేకలుగా ఉంటారు?***" లేదా ఇంకాస్త విపులంగా ఇలా అడిగాడు "***గత సంవత్సరం నీ సంఘంలోని సభ్యులలో ఎంతమంది, ఆకలితో ఉన్నవారికి ఆహారము, దాహముగొన్నవారికి నీళ్లు,నిరాశ్రయులకు లేదా క్రీస్తు అనుచరులైన బాటసారులకు ఆశ్రయము, దిగంబరులకు వస్త్రములనిచ్చారు, మరియు ఎంతమంది రోగులను మరియు చెరసాలలో ఉన్న ఖైదీలను సందర్శించారు?***" అని అడుగగా, నా సంఘస్తులు చర్చికి క్రమంగా వస్తూ, ఆరాధనా గీతాలు పాడుతూ, నా ప్రసంగాలు వింటూ, తమ డబ్బులను కానుకల పెట్టెలో వేస్తున్నప్పటకీ వారిలో అతి కొద్దిమంది మాత్రమే పైన చెప్పినవాటిలో ఏదో ఒకటి లేదా దాదాపు అటువంటివే కొన్ని చేసారన్నది గ్రహించాను. క్రీస్తు నిర్ణయం ప్రకారం వారు మేకలవంటివారు. అందుకు నేనూ కొంతవరకు బాధ్యుడిని అవుతాను, కారణం క్రీస్తునందు ఉన్న మన సోదర సోదరీమణుల యొక్క అక్కరలను తీర్చటం అన్నది దేవునికి ఎంత ముఖ్యమో అన్న విషయాన్ని నేను వారికి బోధించలేదు కాబట్టి. క్రీస్తు ఆజ్ఞాపించిన వాటికి లోబడమని నేను ఎన్నడూ వారికి బోధించలేదు. వాస్తవంగా, క్రీస్తు మనలను ప్రేమించిన రీతిగా మనమూ ఒకరినొకరు ప్రేమించవలెను అని చెప్పిన ఆయన క్రొత్త ఆజ్ఞను గురించి చెప్పక మరియు దేవుని దృష్టిలో అతి ముఖ్యమైనదగు రెండవ గొప్ప ఆజ్ఞ "నిన్నువలె నీ పొరుగువారిని ప్రేమించుము" అన్నదాని గురించి చెప్పక నిర్లక్ష్యం చేసానని గ్రహించాను.

దానికంటే ముఖ్యంగా, నేను ఈ మధ్య కాలంలో బాగావ్యాప్తిలోనికి వస్తున్న అంశం 'సంపదనిచ్చే సువార్త' ఇలా ఈ తరహా ప్రసంగాలను నా సంఘస్తులకు చెబుతూ, శిష్యులను సిద్ధపరచటంలో దేవునికున్న దృక్పథమునకు వ్యతిరేకమైన బోధ చేస్తున్నాను అన్న విషయాన్ని

తుదకు తెలుసుకోగలిగాను. (మత్తయి 6:19-24) లో, తన ప్రజలు భూమిమీద తమకొరకు ధనమును కూర్చుకొనకూడదని మరియు (హెబ్రీ13:5; 1 తిమోతి 6:7-8) లో చెప్పబడినట్లుగా మనకు కనీస అన్నవస్త్రములున్ననూ సరే మనకు కలిగినవాటితో తృప్తి చెందవలెనన్నది యేసు చిత్తమైయున్నప్పటికీ, నేను ధనవంతులైన నా అమెరికా సంఘస్తులకు వారు ఇంకా సమృద్ధిగా కలిగివుండటం దేవుడు కోరుకుంటున్నాడు అని బోధిస్తూవుండేవాడిని. పరోక్షంగా నేను యేసుకు ***లోబడవద్దని*** ప్రజలకు  బోధిస్తూ వచ్చాను (ప్రపంచంలో వేలాది బోధకులు చేస్తున్నట్లుగా).

నా తప్పును తెలుసుకున్న తర్వాత ఎంతో పశ్చాత్తాపంచెంది నా సంఘస్తులను క్షమించమని అడిగాను. ఇక అప్పటినుండి శిష్యులను సిద్ధపరుస్తూ, యేసు ఇచ్చిన ఆజ్ఞలన్నిటికీ బద్ధులైయుండవలెనని వారికి బోధిస్తూవచ్చాను. నా సంఘములో కొందరు యేసు ఆజ్ఞలను పాటించుటకు ఇష్టపడలేదని, వారి తరపునుంచి ఎటువంటి త్యాగాలు చేయవలసిన అవసరంలేని ఒక అనుకూలమైన క్రైస్తవ్యాన్ని వారు కోరుకుంటున్నారని భావించి, ఎంతో భయభక్తితో ఆవిధంగాసేవ చేస్తూవచ్చాను. నేను అనుకున్నది నిజమే. అన్నిటినీ గమనించాక తెలుసుకొన్నది ఏమిటంటే వారిలో అతి కొద్దిమందికి ప్రపంచం యావత్తు బాధపడుతున్న విశ్వా సుల గురించి ఏ బెంగా లేదు. ఇదివరకు ఎన్నడూ విని ఎరుగనివారికి సువార్త ప్రకటించవలెనన్న ధ్యాసే లేదు. దానిబదులుగా,  ధనార్జనపైనే ప్రధానంగా ఆసక్తి చూపుతున్నారు. ఇక పరిశుద్ధత విషయానికి వచ్చేసరికి, వారు తాము కీర్తికి భంగం కలిగించే పాపపు పనులను మాత్రం వదులుకుంటారు, అవి ఎటువంటివి అనగా చివరకు క్రీస్తును యెరుగని, మారుమనస్సు పొందని వారు కూడా ఖండించే పాపకార్యాలన్నమాట. వారు ఏ మార్పుకు ఇష్టపడని సాధారణ అమెరికన్ల వలె తమ జీవితాలను వెలిబుచ్చుతూవుంటారు. వారు వాస్తవంగా ప్రభువును ప్రేమించటం లేదు, ఎందుకంటే వారు ఆయన ఆజ్ఞలను పాటించదలచుకోలేదు కనుక, ఇదే ఆయన పట్ల మన ప్రేమను రుజువుచేస్తున్నదని  ఆయన (యోహాను 14:21)లో చెప్పాడు.

నేను దేని గురించి అయితే భయపడ్డానో అది నిజమని రుజువైంది. కొంతమంది తాము భక్తిగల వారమని చెప్పుకునే క్రైస్తవులు వాస్తవంగా గొఱ్ఱెబొచ్చును తొడుగుకున్న మేకలవంటివారు. మిమ్మును మీరు తగ్గించుకొని మీ శిలువను మోయండి అని వారికి పిలుపును ఇవ్వగా వారిలో కొందరికి ఎంతో ఆగ్రహం వచ్చినది. బాహ్య ప్రపంచంలోని వ్యక్తులు ఏవిధంగా క్లబ్బులలో మరియు బార్లలో ఆనందిస్తూవుంటారో సరిగ్గా ఆవిధంగానే వీరు కూడ చర్చి అనునది ప్రధానంగా మంచి సంగీతముతో కూడిన ఒక సాంఘీక సహవాస అనుభూతిని ఇచ్చే నిలయంగా భావిస్తుంటారు. వారు తమ రక్షణ గురించి మరియు తమ పట్ల దేవుని కున్న ప్రేమ గురించి నొక్కిచెప్పే  ప్రసంగాలను సహనముతో వింటూ ఉంటారు. కాని వారి నుంచి దేవుడు ఏమి కోరుకుంటున్నాడు అన్న విషయాల గురించి వినటానికి ఏమాత్రం ఇష్టపడరు. వారి రక్షణ గురించి ఎవరైన ప్రశ్నించటం వారు ఇష్టపడరు. వారికి ఏదైన నష్టము కలిగిస్తున్న పక్షంలో,వారు దేవుని చిత్తానుసారంగా తమ బ్రదుకులను మలచుకోటానికి ఇష్టపడరు. తాము ఇచ్చిన దానికన్నా దేవుడు మరియెుక్కువగా వారికి తిరిగి ఇస్తాడు అనివారు నమ్మినంతకాలం, మరియు తాము

ఇచ్చినదానికి మేళ్లు పొందుతున్నంతకాలం తమ డబ్బులో కొంత ఇవ్వటానికి వెనుకాడరు. అనగా చర్చి సౌకర్యాలను మెరుగు పరుచుటకు వెచ్చిస్తుంటారు.

## ఆత్మ పరిశీలన చేసుకునే సమయం

ఈ పుస్తకం చదువుతున్న ప్రతి సేవకునికి లేదా సేవకురాలికి పరిశుద్ధాత్ముడు నన్నడిగిన ప్రశ్నే వారు కూడా వేసుకునే మంచి తరుణం వచ్చింది: "***ఒకవేళ నా సంఘంలోని వారందరూ ఈ దినం చనిపోయి, గొఱ్ఱెలు మరియు మేకల యొక్క అంతిమ తీర్పులో నిలబడివున్నచో వారిలో ఎంతమంది గొఱ్ఱెలు మరియు ఎంతమంది మేకలుగా ఉంటారు?***" మేకలవలె నడుచుకుంటున్న తన సంఘస్తులతో, ఆ సంఘ కాపరులు వారు రక్షింపబడ్డారన్న నమ్మకాన్ని వారిలో కలిగిస్తున్నపక్షంలో, దేవుడు వారితో ఏమి చెప్పమని కోరాడో దానికి సరిగ్గా వ్యతిరేకంగా వారు చెబుతున్నారు. ఆ సేవకుడు క్రీస్తుకు వ్యతిరేకంగా పనిచేస్తున్నాడు. మత్తయి 25:31-46లో యేసు చెప్పినరీతిగా, ఆయన ఏదైతే ప్రజలకు చెప్పవలెనని కోరుతున్నాడో దానికి వ్యతిరేకంగా ఈ సేవకుడు వారిని ప్రక్కదోవ పట్టిస్తున్నాడు. ఈ సంధర్భంలో యేసువారితో చెప్పినదంతా ఏమిటంటే, ఆ మేకలవంటి వారిని హెచ్చరించమని. తాము పరలోకమునకు వెళతాం అనే భ్రమలో వారుండటం ఆయనకు ఇష్టం లేదు.

(యోహాను 13:35)లో యేసు అంటున్నాడు మనము ఒకరిపట్ల ఒకరు ప్రేమగల వారమైనయెడల, దీనినిబట్టి మనము ఆయన శిష్యులమని అందరూ తెలుసుకొందురని అన్యులు ఒకరియెడల ఒకరు చూపుకునే ప్రేమకు మించిన ప్రేమగురించే ఆయన ఖచ్చితంగా ఇక్కడ చెబుతూవున్నాడు, ఆ ప్రేమను చూపలేని పక్షంలో ఆయన శిష్యులు అవిశ్వాసులనుండి ప్రత్యేకింపబడిన వారు కాలేరు. యేసు ఏ ప్రేమ గురించి చెబుతున్నాడో అది త్యాగభరితమైన ప్రేమ, అనగా ఆయన మనలను ప్రేమించినట్లే మనం ఒకరినొకరు ప్రేమించినప్పుడు, ఒకరి కొరకు ఒకరు ప్రాణములను ఇవ్వటానికి సిద్ధపడినపుడు అది త్యాగపూరితమైన ప్రేమ అవుతుంది.(యోహాను 13:34; 1యోహాను3:16-20). మనము ఒకరినొకరు ప్రేమించినపుడు,మరణములోనుండి జీవములోనికి దాటియున్నామని, అనగా తిరిగి జన్మించిన వారమైతిమి అని యోహాను తన పత్రికలో పేర్కొంటున్నాడు (1 యోహాను 3:14). క్రీస్తు ఆజ్ఞలను బోధిస్తున్న సేవకులపట్ల సణుగుతూ,వారి గురించి వ్యతిరేకంగా మాటలాడుతూ,వారిని ద్వేషించే ప్రజలు చూపెట్టే ప్రేమ,వారు తిరిగి జన్మించినవారిగా చూపుతున్నదా? లేదు వారు పాతాళమునకు పోవు మార్గములోని మేకలవంటి వారు.

## సమస్త జనులను శిష్యులుగా చేయుట

మనం ప్రారంభించక ముందు, యేసు తన శిష్యులకు ఇచ్చిన ఆ గొప్ప ఆజ్ఞను అందులోనుండి మనమింకేమైన ఇతర సత్యాలను సేకరించగలమేమో చూచుటకు ఒకసారి మత్తయి 28:19-20 వ లేఖనభాగాన్ని పరిశీలిద్దాం.

కాబట్టి మీరు వెళ్ళి సమస్త జనులను శిష్యులనుగా చేయుడి;

> తండ్రియొక్కయు కుమారునియొక్కయు పరిశుద్ధాత్మయొక్కయు నామములోనికి వారికి బాప్తిస్మమిచ్చుచు ; నేను మీకు ఏ యే సంగతులను ఆజ్ఞాపించితినో వాటినన్నిటిని గైకొనవలెనని వారికి బోధించుడి (మత్తయి 28:19-20).

ఆయన **సమస్త జనులను** శిష్యులను కోరుకుంటున్నాడన్న విషయాన్ని గమనించండి. ఇంకా ఖచ్చితంగా అనగా అసలైన గ్రీకు భాషలో వ్రాయబడిన ప్రకారం చెప్పాలంటే, ప్రపంచంలోని ప్రతి **మానవజాతుల** నుండి కోరుతున్నాడన్నమాట. యేసు దీనిని ఆజ్ఞాపించినచో ఆ విధంగా చేయుటకు తప్పక సాధ్యమవుతుంది అన్న విశ్వాసంలోనికి నడిపించబడుతాను. ప్రపంచంలోని ప్రతి మానవజాతి నుండి యేసునకు శిష్యులుగా మనం చేయగలుగుతాం. ఈ పని కేవలం ఆ పదకొండు శిష్యులకు మాత్రమే ఇవ్వబడలేదు, కాని వారి తర్వాత వచ్చిన ప్రతి ఒక్క శిష్యుడికి ఇవ్వబడింది, ఎందుకనగా యేసు ఆ పదకొండుమంది శిష్యులతో తాను వారికి ఆజ్ఞాపించిన ***వాటినన్నిటిని*** పాటించవలెనన్న విషయాన్ని వారు తమ శిష్యులకు బోధించవలెనని వారితో చెప్పాడు. ఆ విధంగా సమస్త జనులను శిష్యులుగా చేయుటకు, అసలైన ఆ పదకొండుమంది శిష్యులు, క్రీస్తు ఆజ్ఞలకు లోబడవలెనన్న విషయాన్ని ***తమ శిష్యులకు*** బోధిస్తూవచ్చారు మరియు ఈ ఆజ్ఞ వారి తదనంతరం వస్తున్న ప్రతి శిష్యుడికి కొనసాగుతూవస్తోంది. ***యేసు శిష్యులలో ప్రతిఒక్కరు సమస్త జనులను శిష్యులుగా చేసే ఈ పరిచర్యలో పాలుపంచుకోవలసివుంటుంది.***

"ఈ గొప్ప ఆజ్ఞ" ఇంకా ఎందుకని నెరవేర్చబడటంలేదు అన్నది ఒక ముక్కలో ఇది వివరిస్తోంది. తాము క్రైస్తవులమని చాటుకునేవారు కొన్ని కోట్లమంది వున్నప్పటికీ యేసుకు లోబడుటకు తమ్మును తాము అప్పగించుకున్న నిజమైన శిష్యుల సంఖ్య అతి తక్కువగా ఉన్నది. ఈ కోట్లాది మంది నామమాత్రపు క్రైస్తవులకు ఈవిధంగా ప్రతిజాతులనుండి శిష్యులను సిద్ధపరచవలెనన్న ధ్యాసే వుండదు, కారణం వారు క్రీస్తు ఆజ్ఞలను పాటించుటకు సుముఖత చూపటంలేదు కనుక. ఈ ప్రస్తావన వచ్చినప్పుడల్లా, వారు తరచుగా ఈ కారణాలు చెబుతుంటారు, "అది నా పరిచర్య కాదు" లేదా "నేను ఆ దిశలో నడిపించబడటం లేదు అని అనుకుంటున్నాను", ఈ విధమైన వ్యాఖ్యానాలు కాపరులు చేస్తుంటారు. వీరందరూ మేక లవంటి వారు. క్రీస్తు ఆజ్ఞలలో తమ కార్యకలాపాలకు అనుకూలమైన, తమకు ఉపయోగపడే వాటిని మాత్రమే ఎన్నుకొంటారు.

ప్రతి నామమాత్రపు క్రైస్తవుడు గనుక యేసును నిజంగా విశ్వసించి వుండినట్లయితే ఎప్పుడో ఈ ప్రపంచంలోని ప్రతి ఒక్కరు సువార్తను వినివుండేవారు. యేసు శిష్యులందరూ చేరి సామూహికంగా ఒక ఒప్పందం చేసుకొనివుంటే ఇది జరిగివుండేది. వారి అమూల్యమైన సమయాన్ని ఈ అశాశ్వతమైన లౌకిక విషయాల మీద ఉంచటం మానుకొని వారి ప్రభువు వారిని ఏమి చేయమని ఆజ్ఞాపించాడో దానిని పూర్తిచేయుటకై వినియోగించి ఉండేవారు. దైవభక్తిగల పాస్టర్లు కొందరు తమ సంఘానికి ఆరాధన కార్యక్రమములో మాట్లాడుటకు

కొంతమంది పరిచర్య బృందం వారు రాబోతున్నారు అని ప్రకటించాక, వారు ఇది కూడ ఊహించగలరు ఆ రోజు సభ్యుల హాజరు తగ్గిపోతుందని. అనేక మంది (మేకలవంటి వారు) ఆ దినం ఇంటిదగ్గరే ఉండిపోవటం లేదా మరెక్కడికైనా వెళ్ళిపోవటం చేస్తుంటారు. ప్రభువైన యేసు చివరిగా ఇచ్చిన ఆజ్ఞను పాటించుటకు వారు ఆసక్తిచూపరు. ఇదిఇలావుండగా, మరోపక్క గొఱ్ఱెలవంటివారేమో సమస్త జనులను శిష్యులను చేయటంలో ఎంతో ఉత్సాహంగా పాల్గొంటూ ఆ పరిచర్యపట్ల ఎంతో ఆసక్తిని కలిగివుంటారు.

మత్తయి 28:18-20లోని లేఖనభాగమునకు సంబంధించిన చివరి అంశం: యేసు తన శిష్యులతో వారి శిష్యులకు బాప్తిస్మం ఇవ్వమని కూడా చెప్పాడు, ఆ ప్రకారంగా ఆయన శిష్యులు ఆ ఆదేశాన్ని శిరసావహించారు. తక్షణమే వారు ఎవరైతే యేసునందు విశ్వసించి మారుమనస్సు పొందారో వారికి బాప్తిస్మం ఇచ్చారు. బాప్తిస్మం అనునది, క్రీస్తు యొక్క మరణం,పాతిపెట్టబడటం, పునరుత్థానం అన్న వాటికి చిహ్నంగా ఒక విశ్వాసి గుర్తింపును తెలియజేస్తోంది. నూతన విశ్వాసులు చనిపోయి క్రీస్తునందు నూతన సృష్టిగా లేపబడుతున్నారు. యేసు కోరుతున్న ఈ సత్యం ప్రతి నూతన విశ్వాసి యొక్క బాప్తిస్మం కార్యక్రమంలో అతడు ఇప్పుడు ఒక నూతన ప్రవృత్తిని గలిగిన కొత్తవ్యక్తి అనే భావనను అతని హృదయంపై ముద్రిస్తూ చిత్రీకరించబడుతోంది. ఎంతో నాటకీయంగా చూపబడుతోంది. అతడు ఇప్పుడు క్రీస్తుతో ఏకమై తనలో నివసిస్తున్న క్రీస్తు ద్వార తండ్రియైన దేవుడు చెప్పినదానిని చేయుటకు అధికారమియ్యబడ్డాడు. అతడు తన పాపముల విషయంగా చనిపోయియున్నాడు, అయితే ఇప్పుడు శుభ్రంగా కడగబడి, పరిశుద్ధాత్మని ద్వార సజీవుడయ్యాడు. అతడు "ఇపుడు క్షమింపబడటమే" కాదు ***పూర్తిగా మారిపోయాడు కూడా***. నిజమైన విశ్వాసులు ఎంతో భిన్నంగావుంటారు, అనగా మునుపు వారు ఆత్మీయంగా చనిపోయివున్నప్పుడు ప్రవర్తించినదానికన్న ఇప్పుడు వారి ప్రవర్తనలో ఎంతో తేడా కనబడుతూవుంటుంది అని దేవుడు మరియొకసారి చూపుతున్నాడు.

ఖచ్చితంగా ఇది యేసు చివరిసారిగా అన్న మాటలలో ధ్వనిస్తోంది, "ఇదిగో నేను యుగసమాప్తి వరకు సదాకాలము మీతో కూడా ఉన్నాను" (మత్తయి 28:20). ఈ ప్రకారంగా తన ప్రజలతో ఎడబాయక నిత్యమూవుంటున్న యేసు సన్నిధి వారి నడతలపై ప్రభావం చూపిస్తుంది అని అనుకోవటం సబబుకాదా?

## శిష్యత్వమును గూర్చి యేసు చెప్పిన నిర్వచనం

మనము ***శిష్యులను*** చేయటమనేది మనపట్ల యేసుకున్న నిర్దిష్టమైన ఉద్దేశ్యం,దానిని మనం స్థిరపరచాం, అనగా ప్రజలు తమ పాపముల నిమిత్తం పశ్చాత్తాపపడుతూ, క్రీస్తు ఆజ్ఞల గురించి తెలుసుకుంటూ వాటికి లోబడేలా చేస్తున్నాం. యోహాను 8:32లో యేసు శిష్యుడనేవాడు ఏవిధంగావుండాలనేది ఇంకా ఈ ప్రకారంగా వివరిస్తున్నాడు:

> మీరు నా వాక్యమందు నిలిచిన వారైతే నిజముగా నాకు
> శిష్యులైయుండి సత్యమును గ్రహించెదరు; అప్పుడు సత్యము

మిమ్మును స్వతంత్రులనుగా చేయును.

యేసు చెప్పినవిధంగా నిజమైన శిష్యులు వాక్యమునందు నిలిచియుందురు లేదా వాక్య ప్రకారం తమ ఇల్లు కట్టుకుందురు. వారు ఆయన వాక్యములోని సత్యాన్ని గ్రహిస్తున్నందున "స్వతంత్రులగుతూ ఉంటారు" మరియు పాపంనుండి స్వతంత్రులగుట యెట్లు అన్న దానిగురించి యేసుచెప్పినదానిని ఆ తర్వాత లేఖనభాగం వివరిస్తోంది (యోహాను 8:34-36). కనుక మరియొకసారి యేసు నిర్వచనం ప్రకారం మనం గమనిస్తున్నది ఏమిటంటే, శిష్యులనేవారు ఆయన ఆజ్ఞల గురించి తెలుసుకుని ఆ ప్రకారం నడుచుకునేవారు.

యేసు తర్వాత ఇలా చెప్పాడు,

మీరు బహుగా ఫలించుటవలన నా తండ్రి మహిమపరచబడును;

***ఇందువలన మీరు నా శిష్యులగుదురు*** (యోహాను 15:8).

ఆవిధంగా యేసు చెప్పిన ప్రకారం శిష్యులు తాము ఫలించటం ద్వార దేవుణ్ని మహిమపరుస్తు వచ్చారు. ఎవరైతే ఫలించరో వారు ఆయన శిష్యులనిపించుకోరు.

తన నిజమైన శిష్యులలో కనబడే ఫలాల గురించి యేసు లూకా 14:25-33లో వివరంగా చెబుతున్నాడు. మనం 25వ వచనం నుండి ప్రారంభిద్దాం:

జనసమూహములు ఆయనతోకూడ వెళ్ళుచున్నప్పుడు, ఆయన వారి తట్టు తిరిగి...

తనతో "వస్తున్న" ఆ గొప్ప జనసమూహముపట్ల యేసు సంతృప్తి చెందాడా? అంతగొప్ప జనసమూహమును సంపాదించడంలో విజయంపొంది, ఆవిధంగా తన లక్ష్యాన్ని సాధించాడా?

లేదు, అంతగొప్ప జనసమూహం తనవెంటే వుంటూ తన ప్రసంగాలు వింటూ, అధ్బుతాలుచూస్తూ మరియు కొన్ని సంధర్భాలలో తన ఆహారం తింటూ తన వెన్నంటేవుండే వారిని చూసి ఆయన సంతృప్తి చెందలేదు. దేవుడిని తమ పూర్ణ హృదయంతోను, ఆత్మతోను, శక్తితోను ఆరాధించే వారికొరకు యేసు వెతుకుతున్నాడు. తన ఆజ్ఞలను పాటించే వారినే ఆయన కోరుకుంటున్నాడు. ఆయనకు శిష్యులు కావాలి. యేసు తనతో కూడా వస్తున్న బహుజనసమూహము తట్టు తిరిగి ఇలా అంటున్నాడు:

ఎవడైనను నా యొద్దకు వచ్చి తన తండ్రిని తల్లిని భార్యను పిల్లలను అన్నదమ్ములను అక్క చెల్లెండ్రను తన ప్రాణమును నహా ద్వేషింపకుంటే వాడు నా శిష్యుడు కానేరడు. (లూకా 14:26).

యేసు చెప్పినదాంట్లో ఏ దోషంలేదు. తన శిష్యుడిగా ఉండవలసిన వ్యక్తిపట్ల ఆయన ఉద్దేశ్యాన్ని తెలిపాడు. అయితే నిజంగానే ఆయన శిష్యులు తాము ఎంతో ప్రేమిస్తున్న వారిని ద్వేషించవలసిందేనా? ఇది ఆచరించుటకు వీలుపడనట్లుగా కనిపిస్తున్నది, ఎందుకంటే మన తల్లిదండ్రులను గౌరవించవలెనని మన భార్య పిల్లలను ప్రేమించవలెనని లేఖనములు ఆదేశిస్తున్నవి కదా.

యేసు ఆ విషయాన్ని నొక్కిచెప్పాలన్న ఉద్దేశ్యంతో ఇక్కడ గూఢార్థంతో చెబుతున్నాడు.

ఏది ఏమైనప్పటికి దీనికి మించింది ఏదీలేదనేది ఆయన ఉద్దేశ్యం. మనం ఆయన శిష్యులుగా ఉండాలంటే, మనం ఇతరులపట్ల ఎంత సహజమైన ప్రేమను కలిగియున్నమో దానికంటే మించిన శ్రేష్టమైన ప్రేమను ఆయన పట్ల మనం చూపాలి. యేసు దేవుడైయున్నాడు ఆయనను మనం పూర్ణ హృదయంతోను, పూర్ణ వివేకంతోను పూర్ణ ఆత్మతోను మరియు పూర్ణ బలంతోను ప్రేమించాలి కనుక ఆయన ఈ విధంగా ఆశించటం చాలా న్యాయంగా ఉంది.

సేవకుడి పని ఏమనగా శిష్యులను తీర్చిదిద్దటం, అనగా దాని అర్థం వారు యేసును మిక్కిలి ప్రేమించే వారిగా ఉండాలి. చివరకు తన భార్య,బిడ్డలు మరియు తల్లిదండ్రుల కన్న యేసును వారు అధికంగా ప్రేమించేలాగున వారిని తయారుచేయాలి. ఈ విషయాన్ని సేవకుడు ఎట్టిపరిస్థితిలోను మరిచిపోకూడదు. దీనిని చదువుతున్న ప్రతి సేవకుడు తనకు తానుగా ఈ ప్రశ్న వేసుకోవటం ఎంతో మంచిది, "*ఈవిధంగా శిష్యులను తీర్చిదిద్దటంలో నేను ఏమాత్రం* ***సఫలీకృతుడ నవుతున్నాను****?*"

ఒకరు యేసును ప్రేమిస్తున్నారన్న విషయాన్ని మనం ఎలా తెలుసుకోగలం? యేసు మనతో యోహాను 14:21 లో ఇలా చెప్పాడు. "నా ఆజ్ఞలను అంగీక రించి వాటిని గైకొనువాడే నన్ను ప్రేమించువాడు". కనుక ఎవరైతే యేసును తన భార్య, బిడ్డలు మరియు తల్లిదండ్రుల కన్న అధికంగా ప్రేమిస్తుంటారో వారు ఆయన ఆజ్ఞలను కూడా పాటిస్తుంటారు. ఆ అభిప్రాయానికి రావటం ఎంతో సబబు. ***యేసు శిష్యులు ఆయన ఆజ్ఞలను పాటిస్తారు***.

## రెండవ ఆవశ్యకత

> యేసు తనను వెంబడిస్తున్న ఆ మహాజన సమూహముతో ఇలా అంటున్నాడు,
> ఎవడైనను తన సిలువను మోసికొని నన్ను వెంబడింపని యెడల
> వాడు నా శిష్యుడు కానేరడు (లూకా 14:27).

ఇది తన శిష్యులుగా ఉండవలసిన వారి నుండి ఆయన ఆశిస్తున్న రెండవ విషయం. ఆయన చెబుతున్నదేంటి? ఇక శిష్యులు నిజంగానే ఓ పెద్ద చెక్క సిలువను మోస్తూ వుండాలనా? లేదు, యేసు తిరిగి ఇక్కడ గూఢార్థంతో చెబుతున్నాడు. యేసు చుట్టూ గుమికూడి ఉన్న యూదులలో అందరుకాక పోయినా అధిక శాతం మంది, నేరస్థాపన చేయబడిన వారు సిలువపై మరణించడాన్ని కళ్లార చూసినవారు.

రోమీయులు నేరాన్ని నిరోధించటానికి, సిలువ మరణ శిక్ష యొక్క తీవ్రతను దాని ప్రభావాన్ని ప్రజలకు చూపాలన్న ఉద్దేశ్యంతో నేరస్థులను పట్టణ ముఖద్వారమునకు వెలుపల రహదారిపైన సిలువేసేవారు.

ఈ కారణంచేత "నీ సిలువను మోయుము" అన్న మాట తిరిగి ఆ రోజులలో సర్వసాధారణంగా వాడబడివుంటుందని నా అభిప్రాయం. సిలువ మరణం పొందిన ప్రతి వ్యక్తి రోమా సైనికుడు తనతో నీ సిలువను ఎత్తుకొని నన్ను వెంబడించు", అని చెప్పడం వింటాడు. నేరస్థాపన చేయబడిన వారికి ఆ మాటలు వినగానే ఎనలేని భయం, ఎందుకంటే ఇక కఠినశ్రమలతో కూడిన సమయం ఆసన్నమైంది అని ఈ మాటలనుబట్టి వారు ఎరుగుదురు

కనుక . కావున ఈ లోకోక్తి సర్వసాధారణంగా వాడబడుతోంది అనగా నీవు ఈ కష్టాన్ని ఎదుర్కోక తప్పదు అన్న భావం ఇందులో ఇమిడివుంది.

తండ్రులు తమ కుమారులతో ఇలా చెప్పటం నేను ఊహించుకోగలను "కుమారుడా, నీవు మరుగుదొడ్డిని త్రవ్వటం అసహ్యించుకుంటున్నావని నాకు తెలుసు. నిజమే అది చాలా దుర్వాసనతో కూడిన హేయమైన పని. కాని నీవు నెలకొక సారి దానిని త్రవ్వవలసిందే, తప్పదు అది నీ బాధ్యత. కనుక **నీ సిలువను మోయి**, వెళ్ళి ఆ మరుగుదొడ్డిని త్రవ్వు". అదేవిధంగా భార్యలు తమ భర్తలతో ఇలా చెప్పటం ఊహించగలను, ఏమండీ రోమీయులకు పన్ను కట్టటం మీరెంత ద్వేషిస్తున్నారో నాకు తెలుసు. కాని ఈరోజు మన పన్నులన్నీ బాకీ పడివున్నాయి మరియు పన్నులు వసూలు చేసే అధికారి మన వీధిలోనికి రానైయున్నాడు. కనుక **మీ సిలువను ఎత్తుకోవలసిందే** తప్పదు వెళ్ళి పన్నులు చెల్లించండి".

ఒకడు సిలువను ఎత్తుకోవటం అనునది తన్నుతాను ఉపేక్షించుకోవటం అన్నదానికి మరో అర్థాన్ని ఇచ్చే పర్యాయపదం వంటిది. మత్తయి 16:24లో: "యేసు చెప్పిన మాటలో కూడా ఇదే అర్థం ధ్వనిస్తోంది, ఎవడైనను నన్ను వెంబడింపగోరిన యెడల, తన్నుతాను ఉపేక్షించుకొని, తన సిలువనెత్తికొని నన్ను వెంబడింపవలెను." దీనిని ఈ విధంగా విపులీకరించవచ్చు "ఎవరైతే నన్ను వెంబడించాలని కోరుకుంటారో వారుతమ కార్యకలాపాలను ప్రక్కన పెట్టి, తను తీసుకున్న నిర్ణయం కారణంగా వస్తున్న కష్టాలను స్వీకరిస్తూ నన్ను వెంబడించాలి."

కనుక, నిజమైన శిష్యులు యేసును వెంబడించుటలో ఎన్ని కష్టాలొచ్చిన ఎదుర్కొనుటకు సిద్ధంగా ఉంటారు వారు పరిచర్యను ఆరంభించక ముందే తాము ఎదుర్కొబోయే కష్టాలను తప్పించలేమని ఎరిగి దాని గురించి ముందే ఒక అంచనావేసుకొని, ఈ పరుగుపందెంను ముగించుటకు స్థిరమైన నిర్ణయంతో ఇందులోనికి దిగుతారు. ఆయనను వెంబడించటానికి మనము ఎంత క్రయధనం చెల్లించాలి అన్న అర్థం ఆయన తర్వాత చెప్పిన మాటలలో ధ్వనిస్తోంది. ఆయన చెప్పినదానిని ఈ రెండు దృష్టాంతములు వివరిస్తున్నాయి.

> మీలో ఎవడైనను ఒక గోపురము కట్టింప గోరిన యెడల దానిని కొనసాగించుటకు కావలసినది తన యొద్ద ఉన్నదో లేదో అని కూర్చుండి మొదట లెక్కచూచుకొనడా? చూచుకొననియెడల అతడు దాని పునాదిని వేసి, ఒకవేళ దానిని కొనసాగింప లేకపోయినందున చూచు వారందరు, "ఈ మనుష్యుడు కట్ట మొదలు పెట్టెను గాని కొనసాగింపలేక పోయెనని" అతని చూచి ఎగతాళి చేయసాగుదురు. మరియు ఏ రాజైనను మరియొక రాజుతో యద్ధముచేయబోవునప్పుడు తనమీదికి ఇరువదివేల మంది తోవచ్చువానిని పదివేల మందితో ఎదిరింప శక్తి తనకు కలదో లేదో అని కూర్చుండి మొదట ఆలోచింపడా? శక్తి లేనియెడల అతడింకను దూరముగా ఉన్నప్పుడే

రాయబారము పంపి సమాధానము చేసికొనచూచును గదా (లూకా14:28-32).

యేసు చెప్పినదాంట్లో చాలా స్పష్టత ఉన్నది: "నీవు నా శిష్యుడిగా ఉండాలనుకుంటే, దాని పరిస్థితిని ముందే అంచనావేసుకో లేనిచో పరిస్థితులు కష్టంగా ఉన్నప్పుడు నీవు విడిచి వెళ్ళిపోతావు. నిజమైన శిష్యులు నన్ను వెంబడించటం వలన వచ్చే కష్టాలను స్వీకరించుటకు సిద్ధంగావుంటారు."

## మూడవ ఆవశ్యకత

యేసు అదేరోజు శిష్యత్వంలో ఉండవలసిన ఇంకొక లక్షణాన్ని తెలిపాడు:

ఆ ప్రకారమే మీలో తనకు కలిగినదంతయు విడిచి పెట్టని వాడు నా శిష్యుడు కానేరడు (లూకా 14:33).

తిరిగి ఇక్కడ యేసు గూడార్థం తో చెబుతున్నాడు అని అనుకోవటం ఎంతో సమంజసంగావుంది. మనకు ఉన్నదంతా మనం ఒదులుకోవలసిన అవసరం లేదు, అనగా ఉండటానికి నీడ మరియు ఆహారవస్త్రాదులులాంటి కనీస అవసరతలు కూడా లేకుండావుండటం అని కాదు. అయినప్పటికీ మనకున్న సమస్తాన్ని మనం విడిచిపెట్టవలసిందే, అనగా దానిమీద మనకున్న అధికారాన్ని దేవునికి అప్పగించాలని అర్థం మరియు ధనాపేక్షను తీసుకొనివచ్చే దుష్టుడికి  ఇకఎన్నటికీ దాసోహంకాక, ***ఆ ధనంతోటే*** మనం దేవుణ్ని ఆరాధించే వారమై ఉన్నాం. అపొస్తలుల గ్రంధంలో చదివినట్లుగా ఆదిమ క్రైస్తవులు ఏవిధంగా చేశారో అలాగే మనకు అక్కరలేని వాటినన్నిటిని వదులుకొని నిరాడంబరముగా జీవిస్తూ పరిశుద్ధమైన దేవుని సేవలో పాలుపంచుకునేవారమవుతాము. యేసు శిష్యుడనగా ఆయన ఆజ్ఞలను పాటించువాడని అర్థం మరియు ఆయన తన అనుచరులతో ఈ భూమి మీద మీకొరకు ధనము కూర్చుకొనవద్దు పరలోకమునందు మీకొరకు ధనము కూర్చుకొనుడి అని ఆదేశించెను.

యేసు చెప్పిన ప్రకారం క్లుప్తంగా  చెప్పాలంటే, ఒకవేళ నేను ఆయన శిష్యుడనైవున్నచో నేను తప్పక ఫలించితీరాలి. నాకుంటుంబములోని వారికన్నా ఆయనను మిక్కటంగా ప్రేమించాలి మరియు ఆయనను వెంబడించాలి అన్న నా నిర్ణయానికి పర్యవసానంగా వచ్చే కష్టాలను ఎదుర్కొనటానికి సముఖత చూపాలి. నా రాబడి మరియు నాకు కలిగినవాటి గురించి ఆయన ఏమి చెబుతున్నాడో దానిని నేను తప్పక ఆచరించాలి. (ఆయన ఆజ్ఞలలో అనేకము ఈ విషయంగురించే చెబుతున్నాయి, గనుక అనేకులు చేస్తున్నట్లుగా ఇక నన్ను నేను మోసపరచుకోను. వారు అంటుంటారు, "నాకు కలిగి ఉన్న దానితో ఏది చేయుమని ప్రభువు నాతో స్వయంగా  చెబుతాడో అది చేయుటకు నేను సిద్ధంగా ఉన్నాను").

***ఈ విధంగా అంకితభావం కలిగిన క్రీస్తు అనుచరులుగా వారిని తీర్చిదిద్దవలసిన భాద్యత సేవకులమైన మనపై ఉన్నది***. ఇదియే దేవుడు మనపట్ల కలిగిన ఉన్న ఉద్దేశ్యం!! ఇందునిమిత్తమై శిష్యులను తీర్చిదిద్దే సేవకులుగా మనం పిలవబడుతున్నాం.

ఇది ప్రపంచంలోని అనేక మంది దైవసేవకులు పూర్తిగా విస్మరిస్తున్న నగ్నసత్యం. నేను చేసినట్లుగానే వారుకూడ తమ పరిచర్యను గనుక పరిశీలించుకున్నట్లయితే, నాలాగే వారు కూడా దేవుని ఉద్దేశ్యాన్ని నెరవేర్చుటంలో ఎంత విఫలమైపోయారో తెలుసుకోగలుగుతారు.

నా సంఘస్తులకు క్రీస్తుపట్ల ఉన్న అంకితభావాన్ని పరిశీలించగా వారిలో చాలామంది ఆయనకు నిజమైన శిష్యులుగా పరిగణింపబడరని నాకు సందేహం కలుగుతోంది.

కాపరులారా మీరు కుడా మీ సంఘాన్ని ఓసారి పరిశీలించి చూసుకోండి. యేసు తన శిష్యులకు ఉండవలసిన లక్షణాల గురించి లూకా 14:26-33లో చెప్పిన ప్రకారం, మీలో ఎంతమంది అ ప్రకారంగా జీవిస్తున్నారు? సువార్తికులారా ప్రజలు తమంతకు తాముగా క్రీస్తు ఆజ్ఞలకు  లోబడేలా మీ ప్రసంగాలు వారిని మార్చగలుగుతున్నాయా?

అంతిమ తీర్పు సమయంలో యేసు ముందు నిలబడకముందే, మన పరిచర్య తీరును పరిశీలించుకునే సమయం ఇప్పుడు ఆసన్నమైంది. ఇదియే మంచి సమయం. ఒకవేళ నేను దేవుని లక్ష్యాన్ని చేరుకోలేకపోతున్నట్లయితే దానిని ఇప్పుడే కనుగొనట మంచిది. ఇక అప్పుడు గుర్తించి లాభం లేదు.

## ఒక స్థిరమైన తుది ఆలోచన

లూకా 14:28-33లో యేసు ఆ జనసమూహమునకు వెల్లడి చేసిన ప్రకారం, ప్రజలు తన శిష్యులుగా ఉండాలని ఆయన కోరుకుంటున్నాడు. ఆయన శిష్యులుగా ఉండుటకు ఇది ఎంత అవసరం? ఎవరైన ఆయన శిష్యులుగా ఉండుటకు ఇష్టపడకపోతున్నట్లయితే వారి సంగతి ఏమిటి? లూకా 14వ అధ్యాయంలో చూస్తే యేసు తన ప్రసంగం ముగింపులో ఈ ప్రశ్నలకు జవాబిచ్చాడు.

> ఉప్పు మంచిదేకాని ఉప్పు నిస్సారమైతే దేనివలన దానికి సారము కలుగును? అది భూమికైనను ఎరువుకైనను పనికిరాదు గనుకదానిని బయట పారవేయుదురు.  వినుటకు చెవులుగలవాడు వినునుగాక (లూకా 14:34-35).

ఇది అసందర్భానుసారంగా చెప్పబడిన మాటకాదు అన్న విషయాన్ని గమనించండి. ఉప్పు నిస్సారం కాకూడదు. ఉప్పు దాని రుచిని కోల్పోయినచో అది దేనికీ పనికిరానిదై "పారవేయబడును."

యేసు శిష్యుడిగా ఉండుటకు ఈ ఉప్పుకు ఏమిటి పోలిక అన్నది గమనిస్తే, సారవంతంగా ఉండాలని ఆశింపబడుతున్నట్లుగానే యేసు తన ప్రజలు తన శిష్యులుగా ఉండాలని ఆశిస్తున్నాడు. యేసు దేవుడై ఉన్నాడు కనుక ఆయనపట్ల మనకున్న సముచితమైన భాద్యత ఏమిటనగా ఆయనను అన్నిటికన్న మిన్నగా ప్రేమించి మన సిలువను ఎత్తుకొని ఆయననువెంబడించాలి. మనము ఆయనశిష్యులము కానిచో మన ఉనికికే కారణమైన ప్రభువును తిరస్కరించినవారమవుతాము ***మనము దేనికీ పనికిరానివారమై "త్రోసివేయబడుటకు"***

***తీర్మానించబడుతాము.***

మరొకచోట, యేసు తన ***శిష్యులతో*** ఈవిధంగా చెబుతున్నాడు (మత్తయి 5:13):

> మీరు లోక మునకు ఉప్పయి యున్నారు. ఉప్పు నిస్సారమైతే అది దేనివలన సారము పొందును? అది బయట పారవేయబడి మనుష్యులచేత త్రొక్క బడుటకేగాని మరి దేనికిని పనికిరాదు (మత్తయి 5:13).

వాస్తవంగా ఇవి చాలా గంభీరమైన హెచ్చరికలు. మొదటిది ఎవరైతే సారవంతమైన ఉప్పువలె (అంటే సమర్పించుకునే విధేయత కలిగి) ఉంటారో వారు దేవునికి ఏదో ఒక విధంగా ఉపయోగ కరంగావుంటారు. మిగిలివారు బయటికు పారవేయబడి, త్రొక్కబడుటకు తప్ప "దేనికి పనికిరారు". రెండవది, ఉప్పువలె సారవంతమైనవారు "నిస్సారవంతంగా" మారే అవకాశం ఉంది, అట్లుకానిచో యేసు తన శిష్యులను హెచ్చరించివుండేవాడు కాడు. నేడు అనేకమంది తమ బోధనలో, ఒకడు క్రీస్తు శిష్యుడిగా ఉండాలి అని చెప్పక, క్రీస్తునందు పరలోక సంబంధిత విశ్వాసిగా ఉండాలి అని చెబుతూ లేదా ఒకడు తన రక్షణా స్థితిని నష్టపోవటం జరగదు అని చెబుతూవుంటారో వారి బోధనలను ఈ సత్యాలు వ్యతిరేకిస్తుంటాయి. మనము తర్వాతి అధ్యాయాల్లో ఆటువంటి తప్పుడు ఉద్దేశ్యాల గురించి మరికాస్త వివరంగా పరిశీలిద్దాం.

